॥ "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... ॥ (13.10.2020)

01. పల్లవి : రామ కోదండ రామ । రామ కళ్యాణ రామ ।
రామ కోదండ రామ । రామ కళ్యాణ రామ ॥ ॥ రామ కోదండ ॥

02. చరణం : రామ సీతాపతి । రామ నీవే గతి ।
రామ నీకు మ్రొక్కితి । రామ నీచేఁ జిక్కితి ॥ ॥ రామ కోదండ ॥

03. చరణం : రామా నీ కెవరు జోడు । రామా క్రీగంట జూడు ।
రామా నేను నీ వాడు । రామా నాతో మాటాడు ॥ ॥ రామ కోదండ ॥

04. చరణం : రామనామమే మేలు । రామ చింతనే చాలు ।
రామా నీవు నన్నేలు । రామ రాయడే చాలు ॥ ॥ రామ కోదండ ॥

05. చరణం : రామా నీకొక మాట । రామా నాకొక మూట ।
రామ నీ పాటే పాట । రామా నీ బాటే బాట ॥ ॥ రామ కోదండ ॥

06. చరణం : రామ నేనెందైనను । రామ వేరెంచలేను ।
రామ యెన్నడైనను । రామ బాయఁగ లేను ॥ ॥ రామ కోదండ ॥

07. చరణం : రామ విరాజ రాజ । రామ ముఖజిత రాజ ।
రామ భక్త సమాజ రక్షిత త్యాగరాజ ॥ ॥ రామ కోదండ ॥

- - -